# మల్లెలు మొగ్గలుగా మోడి మసికాక తప్పదా?

— షి. ధాసు

**అత్యాచారానికి** లోనైన మల్లిక మానసికంగా కుంగిపోయి, తల వంచుకొని కూలబడింది. లేడీ డాక్టరు అమృతవల్లి ఇంకా రాలేదు.

ఆ వూరి పబ్లిక్ హెల్త్ సెంటరు వద్ద గుమిగూడిన కొద్దిమందికి డాక్టరు అమృతవల్లి రాక ఆ రోజు ఏ కారణం చేతనో ఆలస్యం అనిపించింది. అయినా, వస్తే తప్పక న్యాయం జరుగుతుందని అనుకున్నారు. జులాయి రకాలకు తగిన శిక్ష పడుతుందనీ, నైతికమైన విజయం చివరకు తమదే అవుతుందనే విశ్వాసం వాళ్ళలో ఉన్నది.

కాని, ఆ నాడు అదేం చిత్రమో కాని డాక్టరమ్మను ఎంత ప్రబతిమాలినా, అమ్మా, తల్లీ అని ప్రాధేయపడినా, ఆదివరకులా తొందరగా రాలేదు.

విధి నిర్వహణలో వెనకంజ వేయని ఆ అమృత మూర్తి, అందరినీ సమానంగా ఆదరించే ఆ లేడీ డాక్టర్ ఎందుకనో ఆ రోజు ఒక విధంగా ప్రవర్తించింది.

ఏమిటో అగమ్యంగా ఉంది ఆమె ధోరణి.

కుందనం వంటి శరీరాన్ని సాధారణంగా ఆచ్ఛాదించిన మల్లెపువ్వు వంటి చీర ఆమె పవిత్రమైన మనస్సుకు చిహ్నంగా అనుకోవచ్చు. అందమైన ముఖంలోని ఫాలభాగం మీద ఉన్న ఎర్రని కుంకుమ రేఖ ఆమె ఆర్ద్ర హృదయానికి గుర్తు అనుకోవచ్చు. ఆమె విశాలమైన నయనాల్లో ప్రశాంతత తొణికిసలాడుతుంది. ఆమె మాటల్లో మార్దవం కనబడుతుంది. నవ్వు ఎంతో హాయిగా ఉంటుంది.

అందుకనే ఆమె ఆలస్యం చేసినా అవిశ్వంగా అనిపించలేదు. ఏమైతేనేం, చివరికి ఆమె వచ్చింది. మౌనంగా కన్సల్టింగ్ రూములోకి నడిచింది.

అక్కడ ఒక ముసలమ్మ, ఇంకో నడికారు స్త్రీ ఉన్నారు. డాక్టరమ్మను చూసి నించున్నారు. ఇంకా అక్కడ ఉన్న మూడవ మనిషి పదిహేను, పదహారేళ్ళ పడుచు పిల్ల — చిందర వందరగా ఉన్న జుట్టుతో, పీక్కుపోయిన ముఖంతో, అమూల్యమైన వస్తువు పోగొట్టుకున్న మానసిక సంక్షోభంతో...

కుక్కలు కాట్లాడుకొంటే చిరిగిన విస్తరాకుల్లా ఉన్న బట్టలు. అక్కడక్కడ రక్తసిక్తమైన మరకలు.

ఆ అమ్మాయిని పరిశీలనగా చూస్తే—పందులు తుంగముస్తెలకోసం కుళ్ళగించిన భూమిలాగా, సుదించిన ఎనుబోతులు పోట్లాడుకొంటే నడుమ నలిగిన లేగ దూడలాగ ఉన్నది.

చితికిన సిగ్గులాగా, వాడిన మొగ్గలాగా, చిందర వందరైన ముగ్గులాగా ఉందనడం సబబు!

విషయం విన్నప్పటికంటే ఆ పిల్లను చూసినప్పుడు అమృతవల్లి గుండెలో ఏనాటి వ్యథో కలుక్కుమంది. ఏ శాంతించిన అగ్ని పర్వతాలో రగులుకొన్నాయి.

"ఏమవుతారమ్మా ఈ అమ్మాయికి మీరు?"

"నేను అమ్మమ్మ నమ్మా. ఈమె మా పొరుగింటావిడ." ముక్కు చీదుకొన్నది ముసలమ్మ.

"సరే. మీరు కొంచెంసేపు బయట ఉండండమ్మా."

"అట్లాగే, తల్లీ." బయటికి వెళ్ళారు.

మల్లికను నఖశిఖ పర్యంతం పరీక్షించింది డాక్టర్ అమృతవల్లి.

"నీ పేరేమి టమ్మలూ ?"

"మ...ను...ల్లి...క..."

అమృతవల్లి ఒక నిట్టూర్పు విడిచింది.

"నిజం చెప్పు. నిన్ను బలాత్కరించింది ఎవరో తెలుసా?"

"ఆఁ. తెలుసు."

"వూఁ. ఎంతమంది?"

"ఒక్కడే."

"వాడు...నీకు...ఇష్టమా ?"

మాట్లాడలేదు మల్లిక.

"ఏం—మాట్లాడవేం ?" రెట్టించింది.

"ఒకప్పుడు ఉండేది ఇష్టంగా. ఇప్పుడు కాదు."

"ఓహో! బలవంతం చేశాడనా? లేకపోతే ఇష్టమే నన్న మాట!"

మల్లిక అమృతవల్లి కన్నుల్లోకి చూసి తల దించుకొన్నది.

"మరి, నీ ఇష్టం ఏమాత్రం లేకుండా జరిగిందా ఈ పని ?" డాక్టరమ్మ ప్రశ్నించింది.

కడుపులో కత్తితో పొడిచి అడిగినట్లు అనిపించింది మల్లికకు. కళ్ళు దించుకున్నది. సరిగా చెప్పలేక, చెప్పడానికి చేతకాక, ఏడవలేక నవ్వింది ఆ పిల్ల.

* * *

ముందురోజు సాయంకాలం సూర్యుడు పశ్చిమ దిక్కును కసిగా ముద్దు పెట్టుకొంటూంటే, దూరంగా ఎగురుతున్న కొంగలు మల్లెపూల మాలల్లా కనబడుతున్నాయి. శివాలయంలోని గంటలు నిశ్శబ్దాన్ని పగలగొట్టుతున్నవి.

అప్పుడు చింతపల్లి గ్రామంలోని స్త్రీలు, యువతులు, బాలికలు ఆలయానికి బయలుదేరారు. మసక చీకటి పడేటప్పటికి సందడిగా వెళ్ళే జనం తగ్గారు. ఒకళ్ళో ఇద్దరో ఆడవాళ్ళు కలిసి వస్తూ, పోతున్నారు. ఇక సందడి లేదు.

అటువంటి సమయాన ఆలయానికి కొంచెం దూరంగా ఉన్న వీధి నుండి మల్లిక ఒక్కతే బయలుదేరింది. నిర్జనం. సమయం కోసం వేచి, అవకాశం కోసం నిరీక్షిస్తున్న ముగ్గురు క్రూర వాళ్ళు దారి కాశారు. ఆలయానికి వెళ్ళడానికి దిగువను సన్నని కాలిదారి ఉన్నది. ఆ దారి పక్క సీతాఫలపు చెట్లు పచ్చ గన్నేరు చెట్లు గుబురుగా ఉన్నవి. అక్కడక్కడ విసిరేసినట్లుగా బండరాళ్ళు ఉన్నవి. ఆ పక్క బత్తాయి తోట ఉన్నది. దగ్గరలో ఇళ్ళు లేవు.

మల్లిక భీతుకు భీతుకు మంటూ ఆ సన్నని కాలిదారి దగ్గరికి రాగానే ఆ ముగ్గురు ఆ అమ్మాయిని పట్టుకొన్నారు. అరవకుండ నోరు మూశారు. చేతుల్లోని పూజా వస్తువులు పారేసి, కాళ్ళు, చేతులు విదిలించుకొంటూంటే కాళ్ళు పట్టుకొన్నారు. దాదాపు స్పృహ కోల్పోయిన స్థితిలో పక్కనే ఉన్న బత్తాయి తోటలోని పాత బడ్డ ఇంట్లోకి తీసుకొని గడియ పెట్టారు. మల్లిక ఒకటి, రెండుసార్లు చూసి, మనస్సులో మూగగా కోరుకున్న యువకుడే ఆమె పాలిట రాక్షసుడయ్యాడు. మల్లిక శీలం కొల్లగొట్టబడింది.

అర్ధరాత్రి ఒకటి, రెండు గంటల ప్రాంతాల్లో నిస్త్రాణగా ఆ పిల్ల కాళ్ళీడ్చుకుంటూ ఇంటి ముఖం పట్టినప్పుడు చూసిన ఆ వూరి జనం, అప్పటి వరకు వెదికి బెంబేలు పడ్డ తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగింది.

తెల్లవారక ముందే మల్లికకు జరిగిన దురాగతం వూరంతా గుప్పుమంది. ఆ వూళ్ళో ఏనాడూ ఆ విధంగా జరగని సంఘటన అందర్నీ, ముఖ్యంగా ఆడవాళ్ళను కల్లోల పరిచింది. అందుకని మగవాళ్ళు రంగంలోకి దూకి, ఎవరు ఆ దురాగతం చేశారో శోధించడానికి కంకణం కట్టుకొన్నారు. కొద్ది సేపట్లో అసలు రంగు బయట పడిపోయింది.

చివరికి ఈ చర్యతో సంబంధమున్నవాళ్ళను గుర్తించి, వీధిలోకి ఈడ్చడం జరిగింది. కొంత కాలం ఓకారిగా తిరిగి, బేవర్సుగాడనే ప్రఖ్యాతి పొంది, అదృష్టవశాత్తు కొన్ని వేల ఆస్తికి వారసుడైన యువకుణ్ణీ, వాడి స్నేహితుల్ని రచ్చ

FREE ! **ముత్యాల సరాలు** ఉచితం!

## పరిమళం

ఓడ పగిలిన నావికుడొకడు నిర్మానుష్యమైన ద్వీపముమీద అడుగు పెట్టాడు. ఫలవృక్షము ఒక చెట్టు కూడ కనిపించని ఆ ద్వీపము మీద తెల్లని చిన్నారి పుష్పాలు విరివిగా పూసి మనోహరమైన సువాసనను వెదజల్లుతున్నాయి. ఆ పూల మొక్కలు ఇంగ్లాండు దేశమునకు చెందినవి. అవి ఇంత దూరము ఎలా వచ్చాయని ఆశ్చర్యపోయాడు ఆ నావికుడు. జరిగిందేమంటే ఇంగ్లాండునుండి బయలుదేరిన ఒక ఓడలోని నావికుడు వ్యాధిగ్రస్తుడై మరణిస్తే అతని స్నేహితులు ఒక పారతో ఆ ద్వీపములోని మట్టిని త్రవ్వి అక్కడ భూస్థాపన చేశారు. ఆ పారకు అంతకుముందే అంటుకొన్న మట్టిలో ఈ పూల విత్తనాలు ఆ ద్వీపము చేరుకొన్నాయి. మొదట ఆ సమాధిమీద మొలచి ఆటు పిమ్మట ఆ చెట్టు చేమ లేని ఆ ద్వీప ప్రాంతటిని ఆక్రమించి పుష్పించి సువాసన వెదజల్లుతున్నాయి. నావికుని మరణము ద్వారా ఆ ద్వీపమంతా పూల పరిమళముతో నిండిపోయింది.

అటువలెనే యేసుక్రీస్తు మరణము ద్వారా దేవుడనుగ్రహించిన కృపవలన ఈనాడు అనేకమంది మార్పు చెంది క్రీస్తు యొక్క పరిమళమును, వారియొక్క సుస్వభావమువలన అనేక దేశములలో వెదజల్లుతున్నారు. "కృప" అనగా క్రియారూపకమైన ప్రేమ (Love in action). ఈ ప్రేమ ఈనాడు కూడ పాపులను క్రీస్తు యొద్దకు ఆకర్షిస్తుంది.

కుష్ఠరోగులను, అస్పృశ్యులను, అనాథలనూ ఆదరించి వారికి వసతి, విద్యావిధానం ఏర్పరచి, వారు సభ్య సమాజములో స్వతంత్రంగా బ్రతుకుటకు ఉపాధి కల్పించింది ఈ క్రీస్తుప్రేమ. నాగరిక ప్రపంచానికి దూరమై అనాగరిక ప్రజల మధ్య ప్రాణానికి తెగించి సేవ చేయుటకు గుండె ధైర్యమును, ఆత్మబలమును అనుగ్రహించింది ఈ క్రీస్తుప్రేమ. నరమాంస భక్షకులను భక్తిపరులుగా మార్చింది ఈ క్రీస్తుప్రేమ. సాధారణ మానవుడు అధికారం, ఐశ్వర్యం అందం, యవ్వనం, ఇవన్నీ కలిగిన వ్యక్తుల వైపుకు ఆకర్షింపబడతాడు కాని, వృద్ధులను, నిరుపేదలను, వ్యాధిగ్రస్తులను, పాపాత్ములను, కురూపులను ఆదరించి వారికి కూడ దైవప్రేమను రుచి చూపించే క్రీస్తు భక్తులు అనేకమంది ఈనాడు కూడ కనిపిస్తూ వున్నారు. క్రీస్తు పేరట ఏ పని చేసినా అది మార్పుబడిన హృదయమునుండి రావలసిందే కాని అటువంటి మార్పులేనివారి అర్పణలు ప్రభువు అంగీకరించడు. కేవలం మతం మార్చుకొనుట మానవులను నూతన వ్యక్తులుగా చేయదు. దేవాలయములోనికి వెళ్ళి మంత్రాలు, ప్రార్థనలు వల్లెవేసినంత మాత్రాన ఎవరు కూడ వారి మరణానంతరం స్వర్గసీమలో ప్రవేశించరు. తల్లితండ్రులు క్రైస్తవ భక్తులైనంత మాత్రాన వారి వంశములో భక్తి స్రవంతి ప్రవహిస్తుందని చెప్పుటకు వీలులేదు. మార్పు అనేది ఎవరికివారే పొందవలసినది.

యేసుక్రీస్తు పరలోకపు మార్గదర్శకుడు కాదు. ఆయనే ఆ మార్గం. దేశాన్ని శాంతి పరచుటకు బలి పశువులను వధించే పూజారి కాదు. ఆయనే లోక పాపములను మోసి తన రక్తము చిందించి పాపుల పాప పరిహారం కొరకు ప్రాయశ్చిత్త బలి యర్పణగా ఆహుతియైన బలిపశువు. ఆయన సత్యాన్వేషణ కొరకు బయలుదేరిన సర్వసంగ పరిత్యాగి కాదు. ఆయనే ఆ సత్యం. ఆయన మరణించి మూడవ దినమున మృత్యువును జయించి లేచి తనయందు విశ్వాసముంచు ప్రతి వ్యక్తిని కూడ ఇలాటి మరణమునుండి తిరిగి లేపగల శక్తి గలవాడు. చేసిన పాపం కొరకు పశ్చాత్తాపం, యేసుక్రీస్తు మానవుల పాపము కొరకు చేసిన బలియాగమును విశ్వాసం మానవులను నిత్య మరణము నుండి, నిత్య జీవమునకు నడిపించగలవు. మరి ఆ యేసుక్రీస్తు గురించి తెలుసుకొన్నారా ?

ఉచితం !! ఉచితం !!!

కరుణామయుడైన యేసుక్రీసు జీవిత చరిత్ర. ఆయన కమనీయ బోధలు తెలిపే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ పేరు నామా ఈ రోజే తెల్పండి. పోసు ఖర్చులు మేమే భరించి ఉచితంగా మీకు పుస్తకం పంపుతాము.

ఫార్ కార్నర్స్,
పోస్టు బాక్సు నెం. 35,
ఖైరతాబాద్,
హైదరాబాద్-4.

FAR CORNERS.

GOSPEL MESSAGE INSERTED BY FAR CORNERS.


బండమీదికి లాగారు. అందులో కథానాయకుని పేరు బ్రహ్మాజీ. తక్కిన వాళ్ళు పోహరావు, సోములు. డబ్బు చూపిస్తే ఎటువంటి అఘాయిత్యానికైనా 'సై' అనే కుక్కలు!

ఈ ముగ్గురికి సున్నంలోకి ఎముకలు లేవంతగా దేహశుద్ధి జరిగితే, బ్రహ్మాజీ డబ్బిస్తే సాయం చేశామని మిగతా ఇద్దరూ ఏడ్చారు. బ్రహ్మాజీని ప్రశ్నిస్తే తలబిరుసుతనమే కనబడింది. కాని తప్పిదం అనేభావమే కనబడలేదు. అంతలో అనుకోని విధంగా బ్రహ్మాజీ బంధువులు కలగజేసుకోవడం వల్ల అది పెద్ద వ్యవహారంగా, గ్రామ తగువుగా పరిణమించింది. అతను డబ్బు లేకుండా రోడ్ల వెంట తిరుగుతున్నప్పుడు 'ఛీ' అన్న బంధువర్గం, వాడు చేసిన అనుచిత కార్యాన్ని సమర్థిస్తున్న వైనాన్ని చూసిన జనం నిర్ఘాంతపోయారు. అంగబలాన్ని, అర్థబలాన్ని చూపి తాము చేసిన వెధవ పని సబావుగా చూపించుకొనే తత్త్వం జనానికి అసహ్యాన్ని కలగజేసింది. అంతవరకైతే ఫర్వాలేదు. కాని, 'జరిగిన సంఘటనతో మా వాడికి, వాడి స్నేహితులకు ఎటువంటి సంబంధం లేదు. వాడి మీద చెయ్యి చేసుకొన్నందుకు కోర్టు దాకా వెళ్ళవలసి ఉంటుంది. క్షమాపణ చెప్పుకోక పోతే పరిస్థితి విషమిస్తుంది. గప్‌చుప్‌గా నోరు మూసుకోవడం శ్రేయస్కరం. ఇంతకీ ఆ పిల్ల కన్య అని, నిఖార్సయిందని గారంటీ ఏమిటి?' అని ఎప్పుడైతే డబ్బు మదం గొంతు విప్పిందో మిగతా వాళ్ళ ఓర్పు హద్దులు బద్దలైనాయి. కోర్టు ద్వారానే దోషులకు, వాళ్ళను సమర్థిస్తున్న నకిలీ పెద్ద మనుషులకు బుద్ధి చెప్పించాలనే తలంపుతో తీర్మానించుకొని మల్లికను ఆ వూరికి దాపుగా ఉన్న పబ్లిక్ హెల్త్ సెంటర్‌లోని డాక్టరు అమృతవల్లి దగ్గరికి తీసుకొని వచ్చారు.

ఇప్పుడు మల్లికపై అత్యాచారం జరిపిన వాడికి శిక్ష పడాలన్నా, వాణ్ణి సమర్థించిన వాళ్ళు తలలు వంచుకోవాలన్నా, ఆ గ్రామ ప్రజల పరువు, ప్రతిష్ఠలు నిలవాలన్నా అమృత మీద ఆధారపడి ఉంది.

అయితే, డాక్టరమ్మ తలలో ఎన్ని ఆలోచనల తరంగాలు ఉవ్వెత్తుగా ఎగశాయో, మనస్సులో ఎంత మథన ప్రారంభమైందో మాటలు చెప్పలేవు. ఆమెకూడా మల్లికను చూసి పిచ్చిగా నవ్వుకున్నది.

న్యాయాన్యాయాల విచక్షణ, ధర్మాధర్మాల నిర్ణయం, దోషాదోషాల నిర్ధారణ తన వృత్తికి సంబంధించని మాట నిజమే. కాని, సంఘంలోని మనిషిగా అవికూడా తనకు సంబంధించినవే. నిజంగా వాటి కోసం తానేం చేయగలుగుతున్నది? తన నిర్ణయం వల్ల ఏం ఒనగూడుతున్నది?

అత్యాచారానికి లోనైన వ్యక్తిని పరిశీలించడం, అందులోని సత్యాసత్యాలపై అధికార వర్గానికి అందజేయడం, పోలీసు శాఖ తన రిపోర్టును ఆధారంగా దోషిపైన కేసు పెట్టడం, తరవాత శిక్ష విధించడం, ఒక్కోసారి క్షమించి వదలడం—ఇటువంటివి సర్వసామాన్యం!

మళ్ళీ ఇంకో రోజా అటువంటి సంఘటన



పునరావృత్తం! మళ్ళీ అదే తంతు! ఈ పాపపు చక్రం ఆగ దెందుకని?

మానభంగం సన్నివేశాన్ని రమ్యంగా, కళాత్మకంగా చిత్రించి, లేత మనస్సుల్లో ముద్ర వేసేటట్టుగా, వారి నరాల్లో పిచ్చి వూహలు మొలకెత్తేటట్టుగా చేస్తున్న కొన్ని చలన చిత్రాలు ఇందుకు దోహదాలే!

ఇంకా అసభ్యకరమైన, అనుచిత మైన వర్ణనలతో యువకుల గుండెలో విచ్చీ విచ్చని కోర్కెల మొగ్గలు బలవంతంగా విచ్చుకునే విధంగా మోహాన్ని రేకెత్తించే చిత్రాలతో, ప్రతి కిళ్ళీ షాపులో ప్రత్యక్షమయ్యే సెక్సు పత్రికలు ఈ నాడు లెక్కలేదు.

ఇటువంటి దిగజారుడు వాతావరణం బారినుంచి మనస్సుకు రక్షణ లేకపోవడమే అల్లరి చిల్లరి వ్యసనాలు ముమ్మరంగా చెలరేగడానికి కారణం!

ఈ క్షణికమైన ఉద్రేకపు పొంగు వల్ల యువకుల విలువలు తరగవు. సమాజంలో వాళ్ళ స్థితి చర్చా వేదిక కాదు. కాని, యువతుల బ్రతుకు పగిలిన భాజనమై, బజారు పాలై ఎన్ని అనర్థాలకు మూలమవుతుందో ఎంతమంది ఆలోచిస్తున్నారు?

ఈ ఆలోచనా పరంపరలో అమృతవల్లి మల్లికను మరింతగా తేరిపార జూసింది.

లజ్జతో, అవమానంతో నలుగురి నోటిలో నానిన తన హీన స్థితిని తలుచుకుని బాధతో కుంచించుకుని పోయిన ఆ ముక్కుపచ్చలారని కన్నెపిల్ల శిథిల కన్యాత్వం అమృతవల్లి హృదయంలో ఏ నాడో లోతుగా పాతి పెట్టుకున్న జీర్ణ స్మృతుల్ని గాలం వేసి పైకి లాగినట్టనిపించింది. వాటి మననంతో ఆమె చలించి పోయింది. ఆ స్మృతుల పునాదుల మీద కట్టుకున్న ఒక జీవిత సౌధం రంగు మాసి పోయి, కళాకాంతులు చచ్చి, శోకపు సుడిగాలి తాకిడికి బీటలు పడ్డ తీరుగా గోచరించింది.

'హే, భగవాన్! ఆ స్థితి నా శత్రువుకు కూడా వద్దు. అది కలలో కూడా తలచను' అని సజల నయనాలతో గొణుక్కున్నది డాక్టర్ అమృతవల్లి, లోలోపల.

తరవాత ఏదో నిశ్చయంతో మల్లిక వద్దకు వచ్చి, ప్రేమ పూర్వకంగా తల్లి లాగా తల నిమిరింది. తరవాత మల్లికను పరీక్షించింది. ఆ తరవాత ఏదో నోటు చేసుకున్నది. భారం తీరినట్లుగా నిట్టూర్చి, కన్నులు మూసుకున్నది.

అప్పటికి సూర్యుడు ఆకాశంలో త్రాసులోని ముల్లు లాగా సమానంగా ఉన్నాడు.

కొన్ని రోజులు గడిచాయి. పోలీసులు వచ్చారు, మాట్లాడవలసిన వాళ్ళతో మాట్లాడి చక్కాపోయారు.

మీరు చివరకు వాడాల్సింది...

సపట్ లోషన్

మలామ్

తామర, గజ్జి, ఎగ్జిమాకు

తయారుచేయువారు: సపట్ & కంపెనీ, బొంబాయి-2.







(ఆంధ్రుల అభిమాన రచయిత్రి)

శ్రీమతి మాదిరెడ్డి సులోచన అపూర్వ నవల

ఇల్లు కట్టి చూడు-పెళ్లి చేసి చూడు

వెల: రూ. 12-50

అన్ని బుక్ షాపుల్లోనూ దొరుకుతుంది. లేదా 50 పైసలు తగ్గించి M.O పంపండి. ఆ 50 పైసలకు మీకు V.P. లో పంపుతాము.

డిస్ట్రిబ్యూటర్స్:

బాల సరస్వతీ బుక్ డిపో

4 సుంకురామచెట్టి వీధి, మద్రాసు - 600 001

తలనొప్పి మటుమాయం...



అవేదన్

ప్లస్...

ఇపుడు సులభంగా దొరుకుతోంది

శక్తివంతం, అయినా సురక్షితమైనది—కేవలం ఒక్కటే చాలు!

తలనొప్పి, జలుబు-పడిశం, ఫ్లూ నుండి నిశ్చింతగా ఉపశమనం ఇస్తుంది.




SARABHAI®

నమ్మకమైన మందుల పేరు

సారాభాయి కెమికల్స్

Shilpi DM 23/80 Tel.

వింతగా వీరి యత్నాలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా ఉన్నాయి. అన్యాయం చేసిన వాళ్ళు, వాళ్ళను సమర్థించిన వాళ్ళు రొమ్ము విరుచుకుని తిరుగుతూంటే, రిపోర్ట్లు ఇచ్చిన కొంతమందికి తల కొట్టేసినట్లయింది. ఏమిటి ఇలా జరిగింది అని మథన పడి, అవతలి వర్గానికి సంబంధించిన కొంతమంది మంచి మనుషుల దగ్గర ఆ సంగతి కదిపితే, వాళ్ళు చెప్పిన మాటలు విన్న తరవాత పిచ్చెక్కినంత పని అయింది. 'ఏ రిపోర్టులోనూ బ్రహ్మాజీని శిక్షించే పాయింట్లు లేవు. అందుచేత పోలీసు వాళ్ళు చర్య తీసుకోవడానికి అవకాశం కలగ లేదు. బ్రహ్మాజీ బంధువులు ఒకవేళ డాక్టరమ్మను జట్టులో వేసుకొన్నారేమో? ఆవిడ రిపోర్ట్లు సరిగా వ్రాసి ఇవ్వలేదు. మరి? అందుకనే వాళ్ళంతా నిమ్మకు నీరెత్తినట్లు నిశ్చింతగా ఉన్నారు. అదీ సంగతి.'

అందరూ ఈ మాట విని కోపాన్ని దిగమింగుకుని ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు. 'ఎక్కడ న్యాయం? ఎక్కడ ధర్మం? ఎవర్ని నమ్మేటట్లు? ఎవరి మీద ఆధార పడేటట్లు' అని మనస్సులో అనుకున్నారు.

ముఖ్యంగా వాళ్ళ దృష్టి అమృతవల్లి పైన లగ్నమైంది. ఆమెను గురించి ఊహించుకొన్న ఊహలు, ఆమె చిత్తశుద్ధి ఎండమావుల్లా అయిపోయాయే అని ఆమె మీద కోపాన్ని వెళ్ళగక్కారు. అమృతవల్లి మూలంగా మల్లిక జీవితం ఆరడి కావలసిందేనా? ఏమైనాసరే, ఆమెతో ముఖాముఖిగా తాడో పేడో తేల్చుకోవాలి. గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటే సమస్యలు పరిష్కారం కావు. అందరం కలిసే ఈ వ్యవహారం తేల్చుకొందాం — అని వాళ్ళు ఆ మరునాడు అమృతవల్లి తీరికగా ఉన్న సమయాన్ని చూసి, మల్లికను వెంటబెట్టుకొని డాక్టరమ్మ ఇంటివద్ద గుమిగూడారు.

వచ్చిన వాళ్ళను అమృతవల్లి చూసింది. మనసు కలత పడినప్పటికీ నిగ్రహించుకొన్నది. వాళ్ళతో ఏ విధంగా మాట్లాడాలో మనసులో రిహార్సల్ చేసుకొన్నది.

ఆ జనం ఇంట్లోకి వచ్చారు. అందరి ముఖాలు జేవురించి ఉన్నాయి. కొందరు కోపంతో వణికి పోతున్నారు.

"చూస్తారేంటి? పదండ్రా లోపలికి" అన్నాడొకడు.

అప్పటికి అమృతవల్లి వచ్చింది. ఆమెను చూడగానే జనం ఉపశమించారు. ఒక్క క్షణం అక్కడ నిశ్శబ్దం తాండవించింది.

అప్పుడొక మనిషి మాట్లాడాడు.

"ఏమమ్మా! నువ్వు మంచి డాక్టరమ్మ వన్న నమ్మకంతో, మాకు న్యాయం జరుగుతుందని నీ దగ్గరికి వచ్చాం. నువ్వు కూడా అందరిలాగే అయిపోయావు. లంచం పుచ్చుకొని తప్పుడు రిపోర్ట్లు ఇచ్చావో, మరేం చేశావో మాకైతే తెలియదు కాని, ఇంతవరకు ఆ వెధవలకు పెట్టుపోగులు లేవు. ఇదుగో ఆ పిల్ల! ఇక ఈ ఆడకూతురు బతుకు ఏమవుతుందో చెప్పు. ఇంత రభస అయిన తరవాత ఈ వ్యవహారం అట్లాగే ఉండాలా?

ఏమిటి దీనికి మార్గం? ఈ పిల్ల తల్లిదండ్రులు ఎంత కుమిలిపోతున్నారో, మేమెంత లోలోపల బాధపడుతున్నామో నీకేమైనా తెలుసా? నీమీద ఆశలు పెట్టుకొని మేము దీనంగా ఉన్నాం. కాని, జరిగిం దేమిటి? నీ మూలంగానే మాకు తలవంపు జరిగింది. అసలు ఈ పిల్లకు అవమానం జరగ లేదంటావా? అంతా బూటకమనే అంటావా? మాది తప్పంటావా? దేవుడి ముఖం చూసి ఈ పిల్ల ముఖం చూసి చెప్పు. నీ గుండెమీద చెయ్యేసుకొని చెప్పు. వెళ్ళి పోతాం మేము. దాని దుంప తెగ! ఆ ఏడుపు మేమే భరిస్తాం. మేము ఇంతమంది. దొమ్మీగా వచ్చినట్లు రావడం తప్పే అనుకో. కాని, పరువు ప్రతిష్ట కోసం పిల్లని బదుకు ఇట్లా అయిందే అన్న దిగులుతో వచ్చాం—అంతే."

"అవును— అంతే" కొన్ని గొంతులు వంత పాడాయి.

అమృతవల్లి మౌనంగా అందర్నీ కలియ జూసింది.

"దయచేసి మీలో నలుగురైదుగురు పెద్ద మనుషులు ఈ గదిలోకి వస్తే పది నిమిషాలు మాట్లాడతాను. నా మాటలు విన్న తరవాత మీ ఇష్టం వచ్చినట్లు అనండి — అభ్యంతరం లేదు. మల్లికను కూడా తీసుకొని రండి" అని లోనికి వెళ్ళింది.

అందుకు సమ్మతించిన పెద్ద మనుషులు ఆ గదిలోకి వెళ్ళారు, మల్లికతో. అందరూ కూర్చున్న తరవాత అమృతవల్లి కూర్చున్నది. ఆమె ముఖంలో ఇంతకుముందు లేని ఏదో విషాదం కొట్టవచ్చినట్లు కనబడుతున్నది.

"నేను చెప్పిన సంగతి విన్న తరవాత నేను చేసింది తప్పో, ఒప్పో మీరే గ్రహిస్తారు. దాని కోసం నా కథే చెబుతున్నాను. న్యాయంగా అది చెప్ప తగనిదే అయినప్పటికీ, మీరు నన్ను అర్థం చేసుకోవడానికి, లోకాన్ని అర్థం చేసుకోవడానికి అంతకన్నా గత్యంతరం లేక మాత్రమే నా కథ చెప్ప వలసి వస్తున్నది.

ముందుగా ఒక విషయం చెప్పాలి. ఈ మల్లిక మీద కాని, మీ మీద కాని నాకు కోప తాపాలు లేవు. మీ వూళ్ళో ఉన్న ఆ రెండవ వర్గం ఎవరో అసలు నాకు ఇంతవరకు తెలియదు. ఇంకో సంగతి. మల్లిక మీద నా కంటే ఎక్కువ జాలి ప్రదర్శించడానికి ఇంకొకరికి నాకు ఉన్నం తటి అర్హత లేదేమోనని నా అభిప్రాయం. ఇంకొక మాట చెప్పి కథ ప్రారంభిస్తాను. నేను ఈనాటి వరకు లంచం తీసుకోలేదు. తీసుకొనే అవసరం లేదు.

ఈ మల్లిక పేద కుటుంబంలో పుట్టిం దన్నారు. నేనైతే సంపన్నుల ఇంట్లో పుట్టాను. మాది పల్లెటూరే. ఆ వూళ్ళో మాదే పై చెయ్యి. మా మాటే చలామణి అవుతూ ఉండేది. ఇప్పటి వూళ్ళలోలాగే, ఆ రోజుల్లో మా గ్రామంలో కూడా పార్టీలు ఉండేవి. కక్షలు, కావేషాలు ఎక్కువ మోతాదులో ఉండేవి. మీకు తెలిసిన సంగతే. గ్రామాల్లో మంచివాళ్ళు కాని, చెడ్డ

# ఆత్మార్పణం

నీ వొక గాండీవ
నేనో ఒక పాశుపతం
సంధించుము పేదవారి
శక్తికి చిహ్నమ్ముగా—
నీ వొక విప్లవ మేఘం
నేనో ఒక నిర్ఘాతం
కురిపించుము ఉరావార
ఘోర తమసు కూలగా—

నీ వొక మధుమాసం
నేనో ఒక మార్పు పికం
శ్రుతిచేయుము, నవజీవన
ఋతి లాస్యము చేయగా—

నీవొక భావారణం
నేనో ఆశానౌకను
నడిపించుము ప్రగతితీర
సంపన్న నగరాలకు—

- జె. బాపురెడ్డి

వాళ్ళు కాని, ధనికులు కాని, దరిద్రులు కాని ఏదో ఒక పక్షానికి చేరడం తప్పనిసరి. మా నాన్నగారు, పెద నాన్నగారు ఒక పక్షానికి నాయకులు. ఈనాటి లాగే అనాడు కూడా మంచికీ, చెడుకు అభిప్రాయ భేదాలు వస్తూ ఉండేవి. మా నాన్న గారు, పెద నాన్నగారు అన్నిటా సవ్యంగా. దక్షతతో వ్యవహరిస్తున్నప్పటికీ, కొందరికి నచ్చడంలేదనే విషయం విన్నాను.

పరిస్థితులు ఇట్లా ఉండగా, నేను మా గ్రామానికి దూరంగా ఉన్న వూళ్ళో ఎనిమిదవ తరగతి చదువుతున్నాను. మా వూరికి మా స్కూలు రెండు మైళ్ళపైనే ఉండేది. నేను ఎనిమిదవ తరగతి చదువుతున్నప్పుడే వ్యక్తురాల్ని అయ్యాను. పల్లెల్లో ముసలమ్మల మనస్తత్వం మీకు తెలియంది కాదు. మా నాన్నమ్మ నా చదువుకు మంగళహారతి పాడమన్నది. కాని, చదువు మీద నాకున్న ఆసక్తిని బట్టి ఆ క్లాసు పూర్తి అయ్యే వరకు చదివి తీరతానని పట్టుపట్టాను. నా పంతం గెలిచింది.

ఆ సంవత్సరం మార్చి నెలలో స్కూలు వార్షికోత్సవం జరిగింది. నాకు ఒకటో, రెండో బహుమతులుకూడా వచ్చాయి. బహుమతులు అందుకొని, డాన్సులు, డ్రామాలు చూసి ఇంటికి వెళదామనుకొనేసరికి కొంచెం మసక పడింది. సాధారణంగా కొంచెం ఆలస్యమైతే నాకు ఇష్టం ఉన్నా, లేకపోయినా మా కమతగాడు బడి దగ్గరికి వచ్చేవాడు. కాని, ఆ రోజు కోటయ్య రాలేదు. వస్తే బాగుండునని అనుకొన్నను.

పనుల మూలంగా వాళ్ళే పంపి ఉండరనుకున్నాను. ఎప్పుడూ వెళ్ళే దారే, భయమేమిటి అని మనస్సులో అనుకొని మొండిపట్టు గాంభీర్యంతో అప్పట్లాగా వెళ్ళు తున్నాను. ఎడమ పక్క పారుగు కాలువ, కాలువ పక్క దట్టంగా తాడిచెట్లు, కుడివైపు నిమ్మ తోటలు, అక్కడక్కడ మామిడిచెట్లు, బొప్పాయి చెట్లు కూడా ఉన్నవి. చెట్లు ఇంత దట్టంగా ఉన్నాయే అనిపించింది నాకు ఆ రోజు! అయినా, గుండెలో ధైర్యాన్ని పెంచుకొని గబగబా అడుగులు వేస్తున్నాను.

సగం దూరం నడిచాను. అక్కడ చీకటి అలుము కొన్నది. నాకు తాటిచెట్ల మాటున ఏదో అలికిడి అయినట్లు అనిపించింది. అది నాలో పిరికితనం అను కొని వేగంగా నడుస్తున్నాను. ఎప్పుడూ లేని భయం నన్ను లోగొన్నది. ఇంటికి ఎప్పుడు వెళ్ళిపడదామా అన్న ఆత్రతలో ఉన్నాను. అంతలో అకస్మాత్తుగా వెనక నుండి ఎవరో కళ్ళు మూశారు. వెంటనే అరవబోయిన నా నోట్లో గుడ్డలు కుక్కారు. పెనుగులాడాను. గిజగిజ తన్నుకులాడాను. వాళ్ళు ఎవరో నా చేతులు కట్టేశారు. నేను బందీనై పోయాను. అది నా జీవితాన్ని అంధకారబంధురం చేసిన దుష్టమైనటువంటి సంఘటన. నా జీవితం చీకటి చట్రంలో బిగించబడిన విషపు ఘడియ!

తరవాత ఏమయింది! ఎంతమంది అత్యాచారం చేశారో కాని నాకు స్పృహ లేదు. అప్పుడే చస్తే బాగుండేది అనిపిస్తుంది ఇప్పుడు. ఆ రాత్రి నాకోసం గాలించిన మా వాళ్ళు మా వూరి గడ్డివాముల దగ్గర ప్రొద్దున్న నన్ను చూశారు.


నా సంగతి వూరంతా పాక్కిపోయింది. అవమానంతో మా వాళ్ళు సగం చచ్చారు. ముఖం ఎత్తుకొని తిరగడానికి శక్తి లేకపోయింది. మా నాన్న వాళ్ళు ప్రతిపక్షాల్లోని వాళ్ళు మా వాళ్ళపై ఉన్న ప్రతీకారాన్ని నాపై ఆ విధంగా తీర్చుకొన్నారని తరవాత అనుకున్నారు. గ్రామాల్లో ఉన్న పనికిమాలిన వైషమ్యాలకు నేను బలి పశువునై పోయాను.

మా వాళ్ళు చేయవలసిన దానికంటే ఎక్కువగా దోషుల్ని పట్టుకోవడానికి ప్రయత్నించారు. రిపోర్టులు ఇచ్చారు. మనుషుల్ని పంపారు, శాయశక్తులా ప్రయత్నించారు. దోషుల ఆచూకీ దొరక లేదు. అంతేకాక, జరిగిందేమంటే, నా విషయం లోకానికి బాగా ప్రచారమైంది. బాహాటంగా వెల్లడైంది. అనుకొన్న దొక్కటైతే జరిగింది మరొకటి. ఇంకా మేము అవమానంతో చితికి పోవడానికి హేతువైంది.

మా కెంత డబ్బున్నా, ఐశ్వర్యమున్నా, సంపద, పలుకుబడి ఉన్నా అవి మమ్మల్ని రక్షించ లేక పోయాయి. నాకు పెళ్ళి కావడం గగనమైంది. జరిగిన సంఘటన ఆ వ్యవహారాల్లో ముద్ర లాగా కనబడేది. అందుచేత ఆ గ్రామం నుండి బస్తీకి మకాం మార్చాము. పగ బట్టినట్లుగా ఏదో అదృశ్య శక్తులు మా కుటుంబాన్ని వెన్నంటి వేటాడాయి. నా [illegible] మరింత ఎక్కువగా లోకంలో ప్రచారమైంది. నాకు పెళ్ళి అవుతుందనే ఆశ మా వాళ్ళ గుండెల్లో ఎండి పోయింది. జీవితం అంటే నిర్లిప్తత, నిస్పృహ నన్ను ఆవహించాయి.

అలాంటి పరిస్థితుల్లో చదువే నాకు మనశ్శాంతి

వార్తలకు, వ్యాఖ్యలకు, స్వతంత్ర భావ ప్రకటనకు
అందరూ అభిమానించే దినపత్రిక
ఆంధ్రప్రభ




నియమానుసారంగా వాటర్ బరీస్ కాంపౌండ్ రెడ్ లేబుల్ తీసుకుంటే అది రోగనిరోధక శక్తిని పెంపొందిస్తూనే ఉపశమనాన్ని కూడ కలిగిస్తుంది.

- దీనిలో క్రియొసైట్, గైకాల్ ఉన్నందు వలన వెంటనే ఉపశమనం కలుగుతుంది.
- అంతేగాకుండా, చాలాకాలం రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు, దీనిలో అదనంగా ప్రత్యేకమైన టానిక్ పదార్థాలు ఎన్నో ఉన్నాయి.
- విడవకుండా పీడించే దగ్గు, తిరిగి తిరిగి వచ్చే జలుబును అరికడుతుంది.
- ఆరోగ్యాన్నీ, బలాన్నీ తిరిగి కలిగిస్తుంది.




దగ్గుకు,
జలుబుకు
అత్యంత
నమ్మకమైన
చికిత్స

వార్నర్ హిందుస్తాన్ వారి విశిష్ట ఉత్పాదన
వాటర్‌బరీస్ కాంపౌండ్
రెడ్ లేబుల్

WH. 5471

...స్తుందని అనుకొన్నాను. మా వాళ్ళ ఉద్దేశాలను కాలదన్ని, ఎన్నో మాటల విసుర్లు భరించి చదివాను. ఇదిగో, ఇలా డాక్టరమ్మను అయ్యాను. అయితే, నా జీవితంలో ఆనందం, ఆహ్లాదం, అందరికి ఉండే ఆశలు నాలో ఇంకిపోయాయి. నా బ్రతుకు రంగు వెలిసిన బొమ్మలా అర్ధరహితం అయిపోయింది. ఒక్కోసారి జీవితం మీద ఎంతో విరక్తి, మనుష్యుల మీద అసహ్యం నన్ను మృగంలా చేస్తాయికూడా.

ఇప్పుడు నా వయస్సు నలభై సంవత్సరాల కన్నా పైనే. పాతిక సంవత్సరాల క్రిందట జరిగిన ఆ అమానుష సంఘటన నా జీవితం మీద ఎంతటి స్థిరమైన, అదృశ్యమైన కళంక చిహ్నం వేసిందో తలుచుకొంటే నా నరనరాలు జివ్వుమని వణికి పోతాయి. నా బ్రతుకును బలిగొన్న ఆ భయానక మైన స్మృతి, నా తీయని జీవిత గమనాన్ని వక్ర మార్గం పట్టించిన ఆ స్మృతి నన్ను విసిగించి, నా బంధువుల్ని అవమానపరిచి, పట్టి వల్లాస్తుయాంటే ఎంత దుస్సహంగా, దుత్భతంగా ఉంటుందో మీకు తెలుసా? మీకు తెలియదు! మీరు వూహించలేరు!

ఇదీ నా కథ. అయితే, నా కథకు, మల్లికకు జరిగిన అత్యాచారానికి సంబంధం ఏమిటని మీకు అనుమానం వస్తుందని నాకు తెలుసు. మీ అనుమానాన్ని నివృత్తి చేయడానికే నా గొడవ మీ ముందు ఉంచ వలసి వచ్చింది.

'మూడు రోజుల క్రిందట మల్లికను చూడ గానే మల్లికలో నా ప్రతిబింబం కనబడింది. ఇటు వంటి మానభంగం పొందిన వాళ్ళను నేను ఇంతకు ముందు పరిశీలించకపోలేదు. కాని, వయస్సును, పరిస్థితుల్ని బట్టి చూస్తే, ఇది నాకు జరిగిన సంఘటనలాగా అనిపించింది. పెళ్ళయిన వాళ్ళకు, పిల్లలున్న వాళ్ళకు ఇటువంటిది జరిగితే వచ్చే పరిణామాలకు, కన్నె పిల్లలకు వచ్చే పరిణామాలకు ఎంతో తేడా ఉన్నది. మీరు కూడా వాటిని వూహించ వచ్చు.

కాబట్టి మల్లికకు జరిగిన ఈ అత్యాచారం మళ్ళీ నాకే జరిగినట్లుగా విలవిలలాడిపోయాను. లయ తప్పిన నా బ్రతుకు మరల నా కన్నులకు సాక్షాత్కరించింది. నా ఉద్యోగ ధర్మానికి, మానవతా దృష్టికి సంఘర్షణ నాలో ప్రారంభమైంది. వాస్తవ విషయాన్ని రిపోర్టు చేస్తే ఏమవుతుంది? మల్లిక జీవితం నా జీవితంలా కళ మాసి పోతుంది. అన్ని విషయాలకు అతీతంగా ఉండవలసిన డాక్టరు వాస్తవాన్ని వ్యక్తం చేయక పోవడం వృత్తి రీత్యా మహాప రాధమని నాకు తెలుసు. ఈ గుంజాటనలో పడి డాక్టరుగా నా విధి నిర్వర్తించకపోయినా, మానవత్వం దృష్ట్యా, ఉద్దేశపూర్వకంగా రిపోర్టును ఇంకో విధంగా ఇవ్వటం జరిగింది. ఒక జీవితాన్ని జీవింప జేయాలనే ఉద్దేశంతో చేసిన తప్పు, తప్పు కాకూ డదు. అంతకన్నా దీనిలో నా స్వార్థం ఏమి చెప్పండి? మల్లిక బ్రతుకు వెన్నెల్లో విరిసిన సిరి మల్లెలా ఉండాలి కాని, మంటల్లో మసి బారే మల్లెలా ఉండకూడదని, వాలాగా జీవిత మాధుర్యం చవిచూడని అదృష్ట హీనురాలుగా కాకూడదని నా గుండెలోని మాట!

ఈ పిల్లకు పెళ్ళి అయి, పిల్లా పాపలతో కళ కళలాడుతూ ఉండాలి. స్త్రీగా ఈ అమ్మాయి జీవితం చరితార్థం కావాలి! ఈ ఉద్దేశంతోనే మీా రనుకొన్న దానికి భిన్నంగా ప్రవర్తించాను—మీాకు మనస్తాపం కలిగించాను.

మీారు ఒక విషయం గమనించాలి. మీా పరువు, ప్రతిష్ఠ పోయిందని, అవమానం పొందామని బాధ పడుతున్నారు గదూ? పతనం కాబోయే జీవితం ముందు తాత్కాలిక ప్రయోజనం కలిగినా, వాటి విలువ ఎంత? బుగ్గయిపోతున్న చైతన్యవంతమైన బ్రతుకుముందు ఈ ఆవేశ కావేషాల స్థానం ఎంత? మీా పరువు నిలబడితే, మీా వూళ్ళోని కామ పిశాచికి దండన పడితే మల్లికకు జరిగిన కళంకం ప్రక్షాళనం అవుతుందా? ఆలోచించండి.

అసలు ఈ లోకంలోనే ఎంద రెందరు మల్లె పూల వంటి స్త్రీలు కామం కాళ్ళ క్రింద ఆహుతి అయి పోతున్నారో, మల్లిక వంటి పసి మొగ్గలు ఎన్ని మంటల్లో వాడిపోతున్నాయో మీాకు తెలుసా? అట్లా జీవితాలు అధిలం కాని విధానం కావాలి. అందుకై ప్రయత్నం జరగాలి. ఆ మల్లె పూలు గళ సీమల్లో అలంకరింపబడాలి. అంతేకాని, కడుపు చించుకొని కాళ్ళ మీాద వేసుకొనేటట్టు ఉంటే లాభం లేదు.

ఈ పద్ధతి వల్ల నేరస్థులకు రెక్కలు వస్తాయనే మాట నిజమే! మీారు ఆ రెక్కల్ని కత్తిరించే ఉపాయం చూడండి. అయినా, ప్రతి నేరానికి శిక్ష వేస్తే ఈ ప్రపంచమే చెరసాలై పోదా? మార్పు వచ్చే పద్ధతి దీనికి మందు కాదా? మీారూ ఆలోచించండి!

నా నిర్ణయం ఒక్కటే. ఇటువంటి సంఘటనలకు పరిష్కార మార్గం కాకపోవచ్చు. లోకానికి వ్యతిరేకమే కావచ్చు. కాని, నా వ్యథ, ఆవేదన, అనంతాప పురికొల్పగా తప్పో, ఒప్పో ఇట్లా చేశాను. ఈ తప్పును మనుష్యులుగా మీారు క్షమించక పోయినా భగవంతుడనే వాడైనా క్షమించడా?

ఇప్పుడు చెప్పండి—నా [illegible]ం, మల్లిక ముఖం చూసి చెప్పండి. మీారైతే ఏం చేసేవారు? పోనీ, న్యాయం చేయమంటారో చెప్పండి? ఇక మీా ఇష్ట ప్రకారం చేస్తా" అని అమృతవల్లి లేచి నించున్నది. కన్నీటిని కొంగుతో అద్దుకున్నది. మల్లిక వైపు మెల్లగా చూసింది. మల్లిక కన్నులు నీటి తెరలతో మెరుస్తున్నాయి.

పెద్ద మనుషులు ఒకరి ముఖా లొకరు చూసుకొన్నారు. మంచు తెరల వంటి వాళ్ళ ఆలోచనలు అమృతవల్లి మాటల వల్ల పటాపంచలైనాయి. వాళ్ళ దృష్టిలో అమృతవల్లి అనంతంగా ఎదిగి పోయింది. ఆమెను గౌరవంగా, అభిమానంగాచూసి, మల్లికతోపాటు బయటికి వచ్చారు. కొద్దిసేపట్లో బరువు తగ్గిన గుండెలతో అందరూ వెళ్ళిపోయారు.

మృతవల్లిలా తలుపును ఆనుకొని ఆ దృశ్యాన్ని చూస్తున్న అమృతవల్లి నిట్టూర్చి తడి కన్నులు మూసుకొన్నది. ★

# నాకు తెలుసు

-ఎల్. కె. మోహన్

నాకు తెలుసు—దేవుడే మనిషిని సృష్టించాడనీ,
మనిషే డబ్బును సృష్టించాడనీ;
కానీ, దేవుడు వస్ మనిషికన్నా డబ్బుకే డబుల్ విలువనీ,
నాకు తెలుసు—మనసున్న మనిషి హృదయంలో
మమతల మువ్వలుంటాయనీ,
ప్రేమతో మువ్వల సవ్వడి వినవస్తుందనీ;
కానీ, ప్రేమతో పేలీపడే ద్వేషంతో
మువ్వలు రాలిపోతాయని.
నాకు తెలుసు—తెలివైనవాడు రాజకీయాల రేసులో
రాజ్యాలను గెలుచుకుంటాడనీ;
కానీ. మతిలేని మనుషులుకూడా రాజ్యాల నేలుతున్నారనీ.
నాకు తెలుసు —క తికన్నా కలం గొప్పదనీ
హింసకన్నా అహింస శ క్తికలదనీ;
కానీ, కలియుగంలో కత్తే కలాన్ని ఖూనీ చేసిందనీ;
నాకు తెలుసు—ఈ కవిత్వం కూడు పెట్టదనీ;
కానీ విలువ వేయదనీ;
కానీ. కోట్ల ప్రజల కరుడుగట్టిన హృదయాల ఆవేదన
కవిత్వంలో ఉంటుందనీ;
కలం పట్టుకుని కాగితం మీాద
కన్నీరుతో కవితను ఒలికించాలని ప్రయత్నించాను!

# నా దైనందిన చర్య

నే నెవరిని దూషించను
నే నెవరిని ద్వేషించను
నేనను అహంకారముతో
నే నెప్పుడు ఉండబోను
సత్యదృష్టితోడ నేను
నిత్య విధము నడుపుదు
వంచనకు చోటివ్వను
మంచిని నే గౌరవింతు
నే నెవరిని దూషించను....
స్వార్థమె పరమార్థముగా
సోమరిగా నే నుండను
శ్రమ చేసి జీవింతును
సమ్యక్ చింతన చేయుదు
నే నెవరిని దూషించను....

ఆత్మశక్తి నమ్మి నేను
అన్ని పనులు చేయుచుందు
ఫలితము లేమైన గాని
పట్టుదల విడువను నెపుడు
నే నెవరిని దూషించను....
బాధ్యత నా జీవితమున
పరమగు ధర్మంబు
ఉదాసీన భావాలకు
హృదయములో చోటు లేదు
నే నెవరిని దూషించను........
జాతి కుల మతములందు
సమభావము కలిగియుందు
మనుజులలో వ్యత్యాసం
మంచి చెడులందె చూతు
నే నెవరిని దూషించను........
మానవ జాతంత కూడ
మనవలె ఒక కులముగాను
మానవతే మానవుని
మతమై రూపొందాలని
నా చింతను ఎలప్పుడు
వదలక చింతించుదును
నే నెవరిని దూషించను
నే నెవరిని ద్వేషించను.

ఆచార్య గంధం అప్పారావు